# అదృష్టహీని

## శ్రీ కొనకళ్ల వెంకటరత్నం

తెల్లవారగానే హెడ్‌సిస్టర్ మార్గరెట్ మెడికల్ వార్డు కొచ్చేసింది. సిస్టర్ మార్గరెట్ చాలా సీనియరు. ఆసుపత్రి అంతకీ ఆమె వొక్కతే తెల్లదొరసాని. ఆమె అంటే ఆసుపత్రి సిబ్బంది అందరికీ హడలు. తెల్లని విగ్రహమూ, వొంటి రంగుతో కలిసిపోయే తెల్లని యూనిఫారమూ, పక్క జేబూలలో పై జేబూలో మొత్తం మూడు ఫౌన్‌టెన్ పెన్నులూ, చేతిలో గాజుబొమ్మ పిడిగల వొక పిట్ట గొడుగూ, వయస్సు ముదిరినా యవ్వనమింకా దిగజారని జిగీ...ఆమె మదగజయానంతో నడిచివస్తుంటే ఫర్లాంగు దూరంలో ఫలానా ఆమె వస్తోందని అందరికీ గుర్తే. రాగానే చిమచిమలాడడం ఆమెకి అలవాటు. వార్డు పరిశుభ్రత విషయంలో మటుకు ఆమె అతి కరకుగా వుంటుంది. మూలమూలలవున్న సాలీడు బూజులూ, భూతద్దాలకైనా అందని ధూళి పొరలూ ఆమె కంటికి అవలీలగా దొరుకుతాయి. మళ్ళీ రోగులకి మందూ మాకూ సక్రమంగా అందుతూవున్నదా లేదా నర్సులు వాళ్ళని జాగర్తగా కనిపెడుతున్నారా లేదా అన్న ఆరాలుమాత్రం పట్టించుకోదు. వొచ్చీరాగానే ఎవళ్ళ మీదనో వొకళ్ళమీద విరుచుకునిపడి ఇంగ్లీషులో వొచ్చీరాని తెలుగు మిళాయించి, మాట్లాడుతున్నది ఏ భాషో తెలియని గడబిడలో ఆసుపత్రి అంతనీ ముంచెత్తి పారేస్తుందంతే. ఆ కోలాహలంతో సర్జికల్ వార్డులో, మెడికల్ వార్డులో, టి. పి. షెడ్డులో అందరికీ సిస్టరమ్మ వొచ్చిందంటే వొచ్చిందని అవగాహనయిపోతుంది.

వార్డంతా అపరిశుభ్రంగా వుంది. తోవలోనూ రోగుల మంచాలదగ్గరా వొలిచిన నారింజతొక్కలూ, నబలి పూసిన తొనలు, పారేసిన గింజలూ, లోషన్‌లో ముంచి గిరాటేసిన దూదిపింజెలూ చెల్లాచెదురుగా పడి వున్నాయి. చెత్తకుండీలు వార్డుకి దూరంగా వుంచబడివున్నాయి. అవి దగ్గరసా అమర్చి వుంచాలనీ, పూడ్చిన చెత్తకుండీలలో కెత్తి ఆరు గంటలకల్లా ఆసుపత్రి కళాయి చేసినట్టు శుభ్రంగా వుంచాలనీ నూరిపోసి మరీనడుతో వుంటుంది ప్రతిరోజూ. సూపరెంటెండెంట్‌కి వచ్చేటయిమయింది. అంతా గలీజుగా వుంది. నర్సింగ్ ఆర్డర్లీలు ఈ హడావుడికి అప్పుడే లేచారు గావును కళ్ళు నులుపుకొంటూ ఈ ప్రపంచంలోకి పడతేదింకా. వట్టి నల్లమందు భాయీలు. మగనర్సులు ఆడ నర్సులతో ఛలోక్తులు పోవడంమినహా రోగుల మంచీ సెబ్బరా, ఆసుపత్రి శుచీ శుభ్రతా ఏమీ పట్టించుకోరు. గావుకేకలు పెట్టింది. గొంతు చించుకుంది. "ఏడీ తోటీ రాము లెక్కడా?" అని గర్జించింది పేలవలసిన బాంబు ఎవడిమీద విసరాలో తోచక. తోటి రాములు బంగాళావేపు నించీ గబగబా వొచ్చాడు. "ఏమిరా యెదవా - ఏమి సేస్తున్నవు - ఇప్పుడు తెల్లవారెనా నీకు?" అని ముదలకించింది. తోటీ రాములు బిక్కుబిక్కుమంటూ నీళ్ళు నమిలాడు. "పొద్దు పొడిచేశిం దండమ్మగారు. ఆలిచ్చిమయిపోయిందండి" అని నంగినంగిగా గొణిగేడు.

ఛెళ్లున లెంపకాయకొట్టింది సిస్టర్ మార్గరెట్. ఆలిచిమయిందట. వెధవ! వెధవన్నర వెధవ! ఆలస్యమయిందని తనే గోలపెడుతున్నదాయెను. వాడు వొప్పుకునేదేమిటి? ఎందుకాలిస్యమయిందో అహోరించక! కళ్ళల్లో నీళ్లు గిర్రున తిరిగాయి రాములికి. అంతటితో పోకవాడు" అమ్మగారికి గేపకం లేదు గామోసు పొద్దున్నే మీ బంగాళాలో మొక్కలికి నీళ్లు పోసి రమ్మన్నారండి" అని తప్పెవరిదో అమ్మగారి మొహాన్నే బయిటపెట్టి గుర్రుముతో తీక్షణంగా చూచాడు. గతుక్కుమన్నది మార్గరెట్. బాంబు వాడి మీద విసురుదామనుకున్నది తన చేతిలోనే పేలింది. కోపం రూపాయికి పన్నెండణాలు దిగజారిపోయి ఏదో ఇరుకున పడ్డట్టయిందామెకి. కాని వోటమి అంత సులభంగా అంగీకరించే ఘటం కాదాయెను. చుట్టూవున్న స్టాఫ్ నర్సులూ, ట్రెయినింగుకివచ్చిన ఆయాలూ అంతా అదోరకంగా చూచారు వాడి వంక జాలిగా - నేరమెవరిదో అర్థమైపోయినట్టు. వెధవ! కూకలేస్తున్నంతసేపూ గమ్మున వూరుకున్నాడు - తీరాలెంపకాయి కొట్టింతరవాత నోరు పెగిలింది వాడికి. పొగరు! తన సొంతపనులు వాడిచేత చేయించుకుంటున్న వయినం నలుగురికీ తెలియాలనీ, నలుగురిలోనూ తనని చిన్న బుచ్చాలనీ!

ఎవరిదారినవారు చక్కా బోయారు. ఒకడు జాలిపడ్డాడు. వొకడు ముక్కుమీద వేలేసుకున్నాడు. సొంతయింటి చాకిరీకని వాణ్ణి పురమాయించిందీ - పురమాయించి ఆసుపత్రిపనులు ఆలస్యమయినాయని సివాలూ చిందులూ చాలక ఎదురుచెయి జేసుకుంటుందీ!

తరవాత ఎవళ్ళపనిలో వాళ్ళు మునిగి పోయారు. కాని పొద్దున్న తిన్న లెంపకాయ రోజంతా పనిచేస్తోనేవుంది రాములు మెదడ్లో. ఇంటిదగ్గర ఏదో దిగాలుపడి కూచున్నాడు. ఎవరితోనూ ఏమీ చెప్పలేదు. దెబ్బతగలగానే గప్పున కలబడదామనుకున్నాడు. కాని కళ్ళెం చనక్కులాగి క్షణంలో తమాయించుకున్నాడు. తన వోరిమికీ తోడివాళ్ళంతా ఎంతో అవహేళన చేశారు. కాని పడ్డవాడు చెడ్డవాడు కాదులే అని నచ్చజెప్పుకున్నాడు. మర్నాడు సిస్టరమ్మ తప్పకండా తనని పిలిచి "వొరేయ్ రాముడూ తొందరసేసినానులే - ఏమి అనుకోకుమా" అని సమాధానం చెప్పవస్తుంది. చెప్పితీరుతుంది అనుకుని తృప్తిగా వూరుకున్నాడు. కాని





రవి సోప్

మీ ముఖ వర్చస్సును కాపాడి విలాసమును పెంపొందించును.

సోల్ ఏజంట్లు:

ది న్యూ స్టార్ & కో

తండియార్పేట : మద్రాసు-21

మర్నాడు గడిచింది. ఆ మర్నాడూ నడిచింది. ఏమీ అసందర్భం జరగనట్టే సంచరిస్తోంది సిస్టరమ్మ. ఆమెకి చీమకుట్టినట్టయినా లేదు. ఆశ్చర్యమయింది. తడిమి చూచుకున్నాడు. దవడమీద అయిదు వేళ్ళూ అంటుకుపోయి సోకుతున్నాయి. "దీనికి ప్రతీకార మాలోచించాలి" అనుకున్నాడు.

వార్డులదగ్గర వూడుస్తున్నా, రోగుల మంచాలదగ్గర ఫ్లిట్ పంపు కొడుతున్నా, పినాయిలు కలుపుతున్నా కోళాయిదగ్గర స్పిట్టూన్లు కడుగుతున్నా వొకటే ధ్యాస - ఏమి చెయ్యాలీ అని!

రాత్రిరి హెడ్డుగుమాస్తా రాజారావుగారింటికి వెళ్ళాడు; వెళ్ళి సంప్రదించాడు. ఆయన చాణక్యుడు. హెడ్ సిస్టరంటే ఆయనకి వో హం దు కు గు గ్రు గా వున్నది. పిటీషన్ పెట్టమన్నాడు; బావుం దనుకొన్నాడు రాములు. ఇట్లాంటి వోఘాయిత్యం కొయితాని కెక్కిందంటే కొంత కదలిక పుట్టకండా మానుతుందీ అనుకొన్నాడు. హెడ్ గుమాస్తాగారి చాతనే పిటీషను వ్రాయించి వో అర్ధ రూపాయిచ్చి టైపు చేయించి రెసిడెంట్ మెడికల్ ఆఫీసరుగారి కిచ్చాడు. రోగం కుదిరింది భేషైన పని జరిగిం దనుకున్నాడు తోటీ రాములు. పిటీషన్ పెట్టినట్టు గూడా ఎవళ్ళతోనూ చెప్పలేదు. ఎందుకూ ఆర్భాటం, చేసేపని చల్లగా చెయ్యాలిగ్గాని? అనుకున్నాడు. మూడు రోజులయింది. ఏమీ జరిగినట్టు అవుపించదు. తనకి తెలీకండా సిస్టరమ్మని రహస్యంగా మందలించారేమో—హెడ్ గుమాస్తాగారికి మళ్ళా అవుపించాడు. కొయిత్కమీద చర్య ఏమయినా తీసుకుని వున్నట్టయితే తన రిజిస్టరులో నమోదు కావాల్నే - మరి అట్లాంటి వాసనే సోకలేదు. బుట్టదాఖలా అయిందన్న మాట అని చప్పరించేశాడు చివరికి.

ఈసారి సూపరెంటుకి అంటే డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుగారికి పిటీషను పెట్టమని రెచ్చగొట్టాడు. అందులో ఆర్. ఎమ్. వో. గారికి భలానా తారీఖున వొక అర్జీ ఇచ్చినట్టు కచ్చితంగా వుదహరించ మన్నాడు కూడా. మళ్ళా పిటీషన్ వ్రాసి డి. యం. వో. గారి కిచ్చాడు. అర్జీ అందుకుని చదువుకున్నాడు డి. యం. వో. చదువుకుని ముసి ముసి గా నవ్వి "స రే లే - పో" అన్నాడు. తోటీ రాములు రెండు రోజులు నిదానించాడు. ఏమీ చర్య తీసుకున్నట్టు గాని తీసుకోదలిచినట్టు గాని సూచాయగానైనా అవుపళ్లేదు రాములికి. పైపెచ్చు సిస్టరమ్మా డి. యం. వో అతి యిష్టాగోష్టిగా మాట్లాడుకోగా రెండు మూడు సార్లు చూచాడు కూడా. వొకనాడు డి. యం. వో సర్జికల్ వార్డుకి రౌండ్సుకి వచ్చాడు. ఎనీమా కాన్ తీసుకువస్తూ ఆ ప్రసక్తి తేబోయాడు, రాములు. కాని డి. యం వో. చాలా సీరియస్‌గావున్నాడు. ఒక రోగిపరిస్తితిని గూర్చి తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు మొహం పెట్టాడు కావాలని. సమయం కాదని వెనక్కి తగ్గాడు రాములు.

మర్నాడు క్యాంపుకి వెళ్లిపోతున్నాడు డి. యం వో. కారుదగ్గరనిలబడి "ఎన్‌డార్సు దయచేయించలేదు బాబయ్యా" అని అర్థించాడు ముక్తసరిగా. ఓరి వెధవ! వీడికి ఎన్‌డార్సుమెంటు కావాలిట అంటే తానిచ్చిన పిటీషన్‌మీద "భలానా చర్యతీసుకోవడమయినది" అని ఈతోటీ దొరగారికి వ్రాతమూలకంగా తెలియబరచాలన్నమాట! "ఎన్‌డార్సు కావాలీ?" అన్నాడు వెటకారంగా డియం వో, అంతవరకూ వచ్చిందీ అన్నట్టు.

ఎన్‌డార్సుమెంటు రానే వచ్చింది. "తగినచర్య తీసుకోవడమయినది" అని వివరించి వున్నదందులో అంతే.

ఫోం చేసి తమలపాకులు నములుతూ వడవలో పచారుచేస్తున్నాడు, హెడ్డుగుమాస్తా రాజారావుగారు.

రాములు వొచ్చాడు. వ్యవహారం మళ్లీ మొదటి కొచ్చిందే. కొయితమీద జరిగిన భాగోతమంతా చూశా డాయన. విచారణ చెయ్యగా రాములు తాగివొచ్చినట్టూ సిస్టరమ్మ గొడుగుకామతో నెట్టినట్టూ అచాకీ తెలియవచ్చిందని రికార్డయి వున్నదట

(౯౯-వ పేజీ చూడండి)



ఛెళ్లున చెంపకాయ కొట్టింది సిస్టర్ మార్గరేట్.

(11-వ పేజీ తరువాయి)

కాయితమీద. తబిశీలుగా చెప్పాడు రాములికి. వాడు నిర్ఘాంతపోయాడు. డి. యం. వో. ఎవరినీ కనుక్కోలేదు. ఏవీ దర్యాప్తు చెయ్యలేదు. పోనీ తాగినందుకు తనకి శిక్ష వెయ్యాల్సా – అదీ లేదు. అబద్ధంమీద అబద్ధం పేర్చి పెడుతున్నారన్నమాట ఎందుకైనా ముందుకి మంచిదని! ఎంత అక్రమం! తను సిస్టరమ్మని కొట్టమన్నాడా తిట్టమన్నాడా ప్రతీకారం కింద? వో చిన్న మందలింపు వొస్తుంది సిస్టరమ్మకి అనుకున్నాడంతే. అదీ లేదు సరిగదా ఎదురు డి. యం. వో. ని తనమీదకి వుసిగొలుపుతున్నదన్నమాట ఆమె. ఈసారి సర్జన్ జనరల్‌కి పిటీషను పెట్టమన్నాడు హెడ్డు గుమాస్తా.

అదీ అయింది. నేరుగా సర్జన్ జనరల్‌కి పిటీషను పెట్టినందుకు సంజాయిషీ యిచ్చాడు డి. యం. వో. అదట్లా నొక్కిపెట్టి సర్జన్ జనరల్ పిటీషన్‌మీద ఏమి చర్య తీసుకుంటాడో చూదా మనుకొన్నాడు తోటీ రాములు. సర్జన్ జనరల్ ఆఫీసు గుమాస్తా చేతిలో పడిందా కాయితం ముద్రపడి. మామూలు పంథాలో డి. యం. వో. ని వుచితమైన చర్య తీసుకోవాలిసిందని రాశిపెట్టాడుఆగుమాస్తా! సంతకమయింది. డిస్పాచీ అయింది. ఏ ఆఫీసరు కేసంతా తనమీదకే తిప్పి తన కన్యాయంచేశాడో ఆ ఆఫీసరు చేతిలోకే మళ్ళి వచ్చింది కాయితం "అదేమిటో చూడవలసిందని!" ఇదివరకే తీసుకోవలసిన. చర్య తీసుకోవడమయినది" అని రికార్డు చేసి కాయితం లాడ్జిచేశాడు డి. యం. వో; అంటే కాయిత మిహా బబ్బున్నదన్నమాట.

ఈలోగా వొకచోట గలీజు అట్టే పెట్టాడనీ ఒకరోగి బెడ్‌పాన్ అడిగితే యివ్వలేదనీ ఒక యూరినల్ శుభ్రం చెయ్యలేదనీ చిలిపిచిలిపిగా సంజాయిషీలు వొస్తూనే వున్నాయి. సర్జన్ జనరల్‌కి పెట్టిన పిటీషనులో సిస్టరమ్మ తనని కొట్టినప్పుడు స్వయంగా చూచిన నర్సులూ, ఆయాలూ, వార్డు బోయ్‌లూ అందరినీ సాక్షులుగా వుదహరించాడు కూడా. పోనీ లాంఛనప్రాయంగానైనా వొక్కరిని 'ఏమి జరిగింది' అని అడిగిన పాపాన పోలేదు. పైగా వాళ్ళందరికీ కోపమొచ్చింది వాడిమీద "మాతో చెప్పకుండా మమ్మల్నెందుకిరికించావూ" అని. సరిపోయింది! నిజంగా ఆరావొస్తే వీళ్లెవరూ తనవేపు పలుకుతారనుకుందుకు ఆస్కారంలేదు.

ఇదంతా రాజారావు కుట్రా? తను పెట్టిన అర్జీలన్నీ వీళ్లే నీళ్లుకారుస్తున్నారా? అంతమాటా ఆయన మొహాన్నే అనేశాడు రాములు. రాజారావుకి భయమేసింది. కొంపతీసి ఈ అర్జీలన్నీ తనే పెట్టించానని పేలతాడేమో గోల – ఈ అలగా జాతి కేమున్నదీ.

కాయితాలింత గుడ్డిగా పైకీ కిందకీ నడిచినట్టే నడిచి ఆఖరికిట్లా చతికిలబడతయ్యేమిటీ అని! వాడి కర్థంకాలేదు. ఆరోజంతా అతి వుగ్రంగా వున్నాడు వాడు. రుసరుసలూ, అర్థంలేని పేలాపనలూ నాటీ పోటీగా ప్రారంభించాడు.

రాత్రి పదయింది. నిజంగానే తాగాడు రాములు. తిన్నగా సిస్టరమ్మ క్వార్టర్సుకి వెళ్ళి తలుపుకొట్టి నెమ్మదిగా పిలిచాడు ఏదో పని వున్నట్టు. ఆమె బైటికి వచ్చి తెల్లబోయింది. చెళ్లున లెంపకాయి కొట్టి సైకిలుమీద తుర్రుమన్నాడు.

మర్నాడు ఆసుపత్రి తెరిచారు. ఎవరి డ్యూటీవాళ్ళు చేస్తున్నారు. అంతా ప్రశాంతంగానే గడిచిపోయింది. ఇంత సుంభనగా ప్రతీకారం సాధ్యమవుతుందని అనుకోలేదు రాములు. మళ్ళీ మూడోకంటికి వాడికి తెలీదు. ఈ మాత్రం బుర్రమొదట్లో వుంటే ఇన్నాళ్లూ చుట్టుదారిన దేవులాడేవాడు కాడు. ఏ మొహం పెట్టుకొని తోటీ రాములు తనని లెంపకాయి కొట్టాడని చెప్పకుంటుందీ సిస్టరమ్మ? అథవా చెప్పినా పైకనకపోయినా లోన హర్షించని వాడెవడూ?

ఆరాత్రి గాఢంగా నిద్రపోయాడు తోటి రాములు. ★

---

"నువ్వు గుడ్డ ఎందుకు సుట్టావని ఇనస్‌పేటర్ గారడి గారండి. ఇది రెండిలా మెరుస్తోందని సంద చీకట్లో ఎవడైనా సూస్తే సైత్తికొట్టి లాక్కుంటారని సుట్టాసన్నానండి. దానికి గుడ్డ సుట్టకపోతే ఈతిప్పలే రాకపోనేమో బాబూ అన్నానండి నిజమేరా అన్నారండాయన"

"ఇంక వెళ్లు భోంచెయ్యి" అన్నారు నాన్నగారు సుబ్బన్నని.

"రారా" అంది అమ్మ. ఆనాటి కయిపోయింది.

"మర్నాడు అత్తయ్యా వాళ్లూ సుబ్బన్న సంగతి యేమైందో తెలుసుకుందామని వచ్చారు. జరిగిందంతా చెప్పాము. నవ్వారు, జరిగిన తమాషాకి సుబ్బన్న దెబ్బలు తిన్నాడని బాధపడ్డారు.

ఆనాడు సుబ్బన్నని మళ్లీ కాఫీ తెమ్మన్నాను.

"ఏమిస్తా రండి?" అన్నాడు.

"వెండి మరచెంబు" అన్నాను గమ్మత్తుకి.

"నాజన్మలో ఆ మరచెంబు ముట్టుగో" నన్నాడు. మేమంతా ఘొల్లున నవ్వాము. ★

---


## 48 సం॥ లు
## గ్యారంటీ మందులు

అంగసరముల బలహీనత పోగొట్టియదా ప్రకారం సంతోష సౌఖ్యముల కలిగించుటకు నపుంసక తైలం రూ. 10/-: వి. పి. రూ 1/4-

యికమీదట గర్భం రాకుండా ఆపుటకు, లోపలికి సేవించే మందు, గర్భ విరోధిని 1 సీసా రూ. 10/- వి. పి. 1-4-0.

సిద్ధమకరధ్వజం మాత్రలు—శీఘ్ర స్ఖలనం ఆపి .కాళ్లు. నడుమునొప్పులు పోయి, ధాతుపుష్టి బలంకలిగించుటకు సీసా రూ. 10. వి. పి. 1-4-0. కావలసిన వారు రూపాయి పంపేది. రంగూన్, బర్మావారు రూ. 12/- ముందుగా పంపవలెను.

డాక్టర్. రత్నం సన్స్ మెడికల్ హాల్,
మలకపేట బిల్డింగ్స్ – హైద్రాబాదు.

---

## నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహము, నిర్వీర్యక, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. పి. ఏ. &కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.